"ఉద్యోగం చేస్తాను. నివ్విస్తావా? ... మిస్టర్ సాగర్‌రావు ఉద్యోగం కొఱకు నేనెంత ప్రయత్నం చేశానో నీకు తెలియదు. సామర్థ్యంతో నిమిత్తం లేకుండా లంచాలు ఇచ్చిన వారికి ఉద్యోగాలు దొరికాయి, పరపతి కల వారికి ఉద్యోగాలు దొరికాయి, కాని నాలాంటి వాళ్ళంతా నిరుద్యోగులుగానే మిగిలిపోయారు. మాదళంలో వున్న చాలామంది నిరుద్యోగులే. మాలో చాలామంది మంచి మేధావులున్నారు. వివిధరంగాలలో ఆరితేరినవారున్నారు. నేనొక ఇంజనీరును. ఈ చెట్టుఎత్తు ఎంతో కొలువకుండానే అంచనా వేసి సరిగా చెప్పగలను. ఈ కొండకు ఆ గుట్టకు మధ్య ఎంత దూరముందో చెప్పగలను...కాని నాకు వైద్యం తెలియదు. ఆపెట్టెలో నున్న మందేదో ఇచ్చి నాప్రాణం కాపాడండి".

(సశేషం)


కె. పి. జి. వారి అపూర్వ కానుక !!

K.P.G. BANIANS NO 269052 TRADE MARK K.P.G. KNITTING CO.

* రాజు ఇజిప్షిన్ * టిప్‌టాప్ ప్లైన్,
* గోరా ఇజిప్షిన్ * చిల్డ్రిన్
* గోల్డన్ డాలర్ * కె. పి. జి. ఇంటర్‌లాక్

మరియు ఇతర రకాలకు ప్రసిద్ధి చెందిన పేరు

"కె. పి. జి."

K. P. G. Knitting Co.

4/2, Harvey Road :: TIRUPUR-638601


# - విధివంచిత -


రచన :
శ్రీ కాళ్ళ గోవిందరావు.


అర్ధరాత్రి అయింది. రామాపురం రైల్వేస్టేషన్ నిద్రాదేవి కౌగిల్లో హాయిగా, నిశ్శబ్ధంగా విశ్రాంతి తీసుకొంటోంది!

అన్నిపనులు తనే నిర్వహిస్తున్న స్టేషన్ మాస్టరు రాఘవరావు వస్తున్న నిద్రని ఆవలింతలతో ఎదుర్కొంటూ కుర్చీలో అటూయిటు కదులుతూ తంటాలు పడుతున్నాడు.

సుమారు యాభై సంవత్సరాల రాఘవరావు ప్రస్తుతం ఏకాకి. జీవితంలో ఎన్నో ఢక్కామొక్కీలు తిన్నట్టుగా దర్జాగా దర్పంగా జీవిస్తున్నా అతడి ఏకైక సుపుత్రుడు గోపాల్ కోసం ప్రతిక్షణం-వేయికళ్ళతో నిరీక్షిస్తున్నాడు.

మాట పట్టుదలతో గోపాల్, తండ్రిని ఒంటరివాణ్ణి చేసి ఎటో వెళ్ళిపోయాడు. కొడుకలా తన్ని విడిచివెళ్ళిపోతాడని కలలోనైనా వూహించని రాఘవరావు, గుండే కాదు బ్రతుకే చెరువుగా మారినా, మొండి ధైర్యంతో ఆశగా గోపాల్ కోసం ఎదురు చూస్తూ కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నాడు.

ఈ మధ్యనే గోపాల్ యింటికి వస్తున్నట్టుగా ఫ్రమ్ అడ్రస్ లేకుండా తండ్రికి ఒక వుత్తరం వ్రాయడంతో, ఆ వుత్తరాన్ని చూసిన-చదివిన రాఘవరావు నిజంగా కన్న కొడుకుని చూసినట్లుగానే సంబరపడిపోయాడు. ప్రతిరోజు ఆ వుత్తరాన్ని ఒక్కసారైనా చూడందే అతడిమనసు ఒప్పుకొనేది కాదు.

ఆవులింతలకు, చిటికెలకు లొంగని నిద్ర బలం ఎక్కువకావటంతో 'నిద్రకు నేను లొంగను సుమా' అన్నట్టుగా కుర్చీలోంచి లేచి ప్లాట్‌ఫారం వైపు నడవసాగాడు మెల్లగా. మసగ్గా వెలుగుతున్న ఒకేఒక లైటు నేనే రాజునన్నట్లుగా వెలుగుతోంది.

రామాపురం ఏమంత పెద్ద స్టేషనుకాదు. యిప్పు

డిప్పుడే గుర్తింపులోనికి వస్తోంది! జనతా, పాసింజర్లు తప్ప మరేది ఆగవు. మధ్య, మధ్య గూడ్సులు వస్తుంటాయ్ పోతుంటాయ్!

ప్లాట్‌ఫారంలో ఒకరిద్దరుతప్ప మరెవ్వరూ లేరు. ఆ వున్న యిద్దరు-ముగ్గురు గాఢనిద్రలో వున్నారు.

రాఘవరావు ఏదో ఆలోచనలతో రెండు చేతుల్ని వెనుక్కి ముడుచుకొని అడుగులు తూచివేస్తున్నట్టుగా నడుస్తున్నాడు.

♦ ♦ ♦

ప్రక్కనేవున్న చెట్టునీడలో ఎవరో కూర్చున్నట్టుగా కనిపించటంతో మెల్లగా అక్కడకునడిచి అక్కడ కూర్చున్నది 'స్త్రీ' ఆ మాత్రం నిర్ధారణచేసుకొని ఆ చీకటిలో ఆమె వైపు పరికించి చూస్తూ "ఎవరమ్మా నీవు?" అని అడిగాడు రాఘవరావు.

అతణ్ణిచూసిన ఆ స్త్రీ పైటను భుజాలనిండుగా కప్పుకొని అతడివైపు ఆ స్త్రీ నీడలోనే బితుకు-బితుకుమని చూస్తూ "నేనొక అనాథను" అని మాత్రం అనగలిగింది.

"చూడమ్మా, ఆభగవంతుడు ఎవ్వర్నీ అనాథలుగా సృష్టించడు, ఈలోకమే రకరకాల అనాథలను తయారు చేస్తుందమ్మా, ప్రతి మనిషికీ ప్రాణమున్నట్టే ప్రతి అనాథ వెనుక ఏదో ఒక కారణంగాని, కథగానివుండి తీరుతుంది" చూడమ్మా! నేను తండ్రిలాంటి వాడను, నీవిషయం వివరంగా చెప్పుదువుగాని, యిలారా అమ్మా! అని అంటూ ఆమెను తన వెంట రమ్మని చెయ్యూపాడు రాఘవరావు.

ఆ స్త్రీ ఒక్కగడియ తటపటాయించి, లేచినిల్చుని అతణ్ణి అనుసరించింది. రాఘవరావు ఆఫీసుగదిలోనికి తీసుకువెళ్ళి కుర్చీచూపించాడు కూర్చోమని. ఆమె మాట్లాడకుండా కూర్చుంది.

వెలుతురులో ఆమెను ఆపాదమస్తకం ఓరకంట చూశాడు రాఘవరావు, సంస్కారం, గంభీరం, అందం, అన్నీ సమపాళ్ళలో రంగరించి మూర్తీభవించినట్లుచక్కగావుందామె. ఎవరో అయినింటి బిడ్డలా వుందనుకున్నాడు రాఘవరావు. ఆమె వయసు పద్దెనిమిదిలోపే వుండొచ్చని వూహించుకున్నాడు. ఫ్లాస్కులోని కాఫీని రెండు గ్లాసుల్లోనూ సగం-సగంపోసి ఆమెకో గ్లాసునిచ్చి తనో గ్లాసుతో త్రాగసాగాను.

ఆమె మెల్లగా కాఫీని త్రాగుతూ రాఘవరావుని చూడసాగింది. ఇంతవృద్ధాప్యంలోనూ అంత ఓపిగ్గా పని చేస్తున్న అతడిని మనసులోనే మెచ్చుకుంది.

కాఫీలు త్రాగాక యిద్దరికీ కాస్త రిలీఫ్ ఇచ్చినట్టుగా వుంది.

ప్రపంచమంతా మూగబోయినట్టుగా ప్రశాంతంగా వుంది వాతావరణం!

కర్చీఫ్‌తో ముఖాన్ని అద్దుకుంటూ "నీ పేరేమిటమ్మా?" నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ అనునయంగా అడిగాడు రాఘవరావు.

'నందన' పొడిగా సమాధానమిచ్చింది ఆమె. ఆమె మాట తీరులోఎందుకో కొంత విసుగు, నిస్పృహ కనిపిస్తోంది రాఘవరావుకి.

"ఏవూరమ్మా?" మళ్ళీ అడిగాడు కుతూహలంగా.

అందుకామె యిబ్బందిగా ఫీలవుతూ అటూయిటూ కదుల్తూ "అయ్యా! దయచేసి వివరాలేవీ నన్నడగొద్దు!" ప్రార్థిస్తున్నట్టుగా వుందామె కంఠం.

'తెలుసుకోవద్దు' అన్న విషయాల్నే తెలుసుకోవాలనిపిస్తుంది ఎవరికైనా. రాఘవరావు కూడా అదే అభిప్రాయంతో అనునయంగా "చూడమ్మా! బాధలు మనసులో దాచుకుంటే అవి పెరుగుతాయేగాని తరగవు, ఆత్మీయులతో చెప్పుకుంటే కొంత ఆత్మశాంతి వుంటుంది..." చెప్పమన్నట్టుగా చూస్తూ అన్నాడు రాఘవరావు, అతడిపట్టుదల చూస్తుంటే నందనకి యిక చెప్పక తప్పదనిపించి చెప్పటం ప్రారంభించింది, "నాకు తల్లీతండ్రీ లేరు, యిప్పటివరకూ నేను మేనమామ గారి అండలో పెరిగాను; కాని నేనిన్నాళ్ళూ నాగుపామునీడ పెరుగుతున్నానని తెల్సుకోలేక పోయాను, నా మేనమామే నన్ను వ్యభిచారిగా చేసి డబ్బు సంపాదించాలనుకోవటంతో నా కతడిపై పరమ అసహ్యంవేసింది, అంత కన్నా చస్తేనయమనిపించి, యిల్లువిడిచిపెట్టాను ఆ దేవుడిపై భారంవేసి......" చెప్పటం ఆపింది నందన. ఆ తరువాత జరిగింది అతడితో చెప్పడానికి సంకోచిస్తున్నా ఆమె అంతరంగంలో మాత్రం అల్లకల్లోలంగా జరిగిపోయిన భయంకరదృశ్యాలు కనపడ సాగాయి.

♦ ♦ ♦

గమ్యంలేని ప్రయాణంలో రైలెక్కిన నందనకి భయంకరమైన భవిష్యత్ మరీ భయకంపితురాల్ని చేసింది!

'నీ ఆలోచనలతోనూ, నీకష్టసుఖాలతోను నాకు' సంబంధం లేదన్నట్టుగా రైలు అలిసిపోయినట్లు కొన్ని స్టేషన్లో ఆగుతోంది వెళ్ళుతోంది!

నందన ఒక స్టేషన్‌లో టికెట్ కలెక్టర్ రావడంతో గత్యంతరంలేక, నానా రభసాపడాల్సి వస్తుందని వెనుకప్రక్కగా దిగిపోయి స్టేషనంతా తిరగసాగింది దారితప్పిన పిల్లవాడిలా!

స్టేషనంతా కోలహాలంగావుంది. పనివున్నా లేకున్నా అక్కడ ప్రతి ఒక్కరి ముఖాలోనూ 'గాభరా' కనపడుతోంది. అంతాహడావుడిగా అటుయిటూ తిరుగుతున్నారు.

"ఏమండి! బెజవాడ వెళ్ళడానికి బండి ఎన్నిగంటలకుంది?" ప్లాట్‌పారం చివర సిమ్మెంటు బెంచీమీద ఒంటరిగా కూర్చున్న గోపాల్‌ని సంకోచిస్తూ అడిగింది నందన. ఆమె చూపులు క్రింద కాలిబ్రొటనవేలు ప్లాట్‌ఫారం మీద గీస్తున్న పిచ్చి గీతల్ని చూస్తున్నాయి. గోపాల్ ఆమెకన్నుని కంఠస్వరం విని ఆపాదమస్తకం తిలకించాడు.

చందమామలోని కచ్చులా అందమైన ఆమె మొహంలో విచారం, బెంగ-భయం కొట్టోచ్చినట్టుగా కనిపించడంతో-అందులోనూ చేతిలోగాని, అక్కనగాని ఎటువంటి సామానులేకపోడంతో అతడికి ఆమెపై అనుమానంవేసి వివరాలడగసాగాడు.

నందన జంకుతూ కొన్నినిజాలు చెప్పసాగింది. ఆమె టూకీగా చెప్పిందంతా విన్న గోపాల్ ప్రస్తుతం ఆమె 'అనాథ' అని మాత్రం తెల్సుకున్నాడు.

"చూడండి! ఒంటరిఆడది రోడ్డుమీద పడిపోయిన వస్తువు లాంటిది. దానిపై అందరికీ హక్కుంటుంది. మీరు అన్యదా భావించనంటే కొంతఅలసట తీరేదాకా మా గదిలో విశ్రాంతి తీసుకొని ఆతరువాత మీరు ఏబండి ఎక్కించమంటే దాన్ని ఎక్కిస్తాను. ఈ పరిస్థితిలో మీరిలా చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం!" అంటూ ఆమె సమాధానం కోసం ఆత్రంగా చూడసాగాడు గోపాల్.

మౌనం అర్ధాంగీ కారంగా భావించిన గోపాల్ లేచి నిల్చుని బట్టలుదులుపుకొని మెల్లగా అడుగులు వేయసాగాడు. నందన అతణ్ణి అనుసరించ సాగింది.

ఎప్పుడూ ప్లాట్‌ఫారంమీద వుండే పర్మనెంటు వ్యక్తులు అప్పుడే నందన గురించి రకరకాలుగా ఊహాగానాలు ప్రారంభించారు.

ఒక మగవాడు ఒంటరివాడైతే అంతగా పట్టించుకోని లోకం, అదే స్త్రీ అయితే వెంటనే రకరకాలుగా

★

కౌముదీ పిక్చర్ వారి
రంగుల చిత్రం
"రామబాణం" లో
ప్రభాకరరెడ్డి – శుభ

★



ఎల్లప్పుడూ...

ఎమరాల్డ్ బనియన్లనే ఉపయోగించండి.




26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602

Regd. No. 300188

వ్యాఖ్యానిస్తుంటుంది. ఏమిటో విచిత్రం! అది ఒంటరితనంలోని 'బాధ' అనుభవిస్తున్న గోపాల్‌కీ తెలుసు!

స్నాన పానాదులు అయినతరువాత కాఫీటిఫిన్లు హోటల్ నుండి తెప్పించి యిద్దరూ తిన్నారు.

సాయంత్రం రూమ్‌మేట్ ప్రభాకర్ గదిలోవున్న స్త్రీ నందనాన్ని చూడగానే ఏమీ అర్థం కానివాడిలా గోపాల్‌ని చూసాడు. గోపాల్ మిత్రుడి భావం తెల్సుకున్నట్టుగా కళ్ళతోనే అంతా తరువాత చెబుతానన్నట్టుగా సౌంజ్ఞ చేసి ఏదో పనిమీద బజారుకి వెళ్ళాడు రెండో కొత్తవ్యక్తిని చూసిన నందన 'అయితే ఈ రూములో వుండేది యిద్దరు బ్రహ్మచారులన్న మాట' అని అనుకొని ఓరకంట ప్రభాకర్‌వైపు చూసింది.

ఎలుకను చూస్తున్న పిల్లిలా కనిపించాడు ఆమెకళ్ళకు ప్రభాకర్.

ఎందుకో అతడిపై ఆమెకు సదభిప్రాయం కలగలేదు. నందన మనసులో ఏదో ఒక మూల చిన్న భయం లాంటిది వేయసాగింది!

మళ్ళీ ఆమె అనవసరమైన వూహాలకు మళ్ళిలోనే నవ్వుకొని ఏదోపుస్తకం చేతిలోనికి తీసుకొని తిరగవెయ్యసాగింది నందన.

రాత్రి భోజనాలైన తరువాత గోపాల్ ప్రభాకర్‌తో చెప్పి ఒక స్నేహితుణ్ణి కలవడానినని బస్టేండుకి వెళ్ళాడు అప్పటికి టైము సుమారు తొమ్మిదిగంటలు. గదిలో యిక మిగిలింది నందన, ప్రభాకర్.

ప్రభాకర్ మంచంవేసి దానిపై పక్కవేసి ఆమెను పడుకోమన్నాడు. 'మరి మీరో?' అని అడిగింది నందన. 'పరవాలేదు' మేం యీరాత్రి ఎలాగో అవతల ఎడ్జస్టు అవుతాం అని అన్నా లోపల 'అసలే చలిగా వుంది ఈ రాత్రి ఎలా గడుస్తుంది?' అనే భయం వేయసాగింది.

"పరవాలేదు మీరు లోపలే పడుకోండి" అని అంటూ బొంత నొకదాన్ని క్రిందకీసుకొని ఒకమూలగా పడుకుంది నందన.

'హామ్మయ్య' అని ఒకనిట్టూర్పువిడిచి ప్రభాకర్ మంచంపై మేనువాల్చాడు. భయంతో, అలసిపోయిన నందన హాయిగా నిద్రపోసాగింది.

పస్తులున్న వాడిముందు పిండివంటలతో వడ్డించిన విస్తరిలా వుంది నందన. అసలే రాత్రి అందులోను దిక్కులేని అందమైన ఆడది, గదిలో......ఒంటరిగా......

ప్రభాకర్‌కి నిద్ర రావటంలేదు. తదేకంగా ఆమెనే చూస్తున్నాడు. దొరికిన ఛాన్సు పోగొట్టుకో కూడదనుకున్నాడు. నిముష నిముషానికి అతడిలోని ఓపిక కొవ్వొత్తిలా కరిగిపో సాగింది. ధైర్యంతో ఆమె ప్రక్కలోచేరి గట్టిగా కౌగిలించుకున్నాడు ప్రభాకర్. తృళ్ళిపడిలేచింది, పోరాడింది, ఒద్దని ప్రాధేయపడింది, నందన, కాని పశుబలంముందు ఓ అబలబలం ఏపాటిది? ప్రభాకర్ చేతిలో ఆమె ఓడిపోయింది! అతడి క్షణికోద్రేకానికి ఆమె శీలం బలైపోయింది! ఆకలితీరిన పులిలా ప్రభాకర్ మంచంపై పడుకున్నాడు. దెబ్బతిన్న లేడిలా నందన విలవిల్లాడిపోతూ నిద్రరాక, ఆ బొంతపైనే దొర్ల సాగింది. ప్రభాకర్ యింతకు తెగిస్తాడని కలలోనైనా వూహించలేదామె.

(సశేషం)

★

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 49, Badrian Street, Madras-600001.